# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU


# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 27-01-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-01-27 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-01-28 | 2023-01-29 | 2023-01-30 | 2023-01-31 | 2023-02-01 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 29.7 | 29.9 | 30.0 | 30.2 | 29.8 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 16.6 | 16.9 | 17.2 | 17.5 | 16.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 88 | 90 | 88 | 86 | 89 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 64 | 62 | 61 | 58 | 62 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 7.0 | 7.0 | 7.0 | 7.0 | 7.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 70 | 70 | 110 | 70 | 70 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 2 | 3 | 2 | 3 | 2 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 29-30 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 16-17 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం మామిడిలో రసం పీల్చు పురుగులు ఆశించేందుకు అనువుగా వుంది. నివారణగా అసిఫేట్ 1.5 గ్రా. / లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుత వాతావరణం వేరుశనగలో పేనుబంక ఆశించడానికి అనుకూలం. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం పొడి వాతావరణం నెలకొని వుండి రబీ వేరుశనగలో తామర పురుగులు మరియు పచ్చదీపపు పురుగులు ఆశించే అవకాశం వుంది. • తామర పురుగుల నివారణగా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోన్నట్లైతే వేరుశనగలో రసం పీల్చు పురుగులైన మొవ్వు కుళ్ళు తెగులు రాకుండా నివారించవచ్చును. • పచ్చదీపపు పురుగుల నివారణగా డైమీథోయేట్ 2 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడుత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మిరప | • ప్రస్తుతం మిరప పంటలో పైముడుత మరియు లోముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫాసలోన్ (జాలాన్) 3 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మావిడి | • ప్రస్తుత వాతావరణం మామిడిలో రసం పీల్చు పురుగులు ఆశించేందుకు అనువుగా వుంది. నివారణగా అసిఫేట్ 1.5 గ్రా. / లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. ప్రస్తుతం ఆలస్యంగా మామిడిలో పూత మొదలవుతున్న చోట మల్టి-కె 10 గ్రా. లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయతొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం ఉంది. నివారణగా క్లోరిఫైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |